RNI NO.TELTEL/2023/87655

# దీక్ష ప్రభ

08-02-2026
ఆదివారం, హైదరాబాద్

తెలుగు దినపత్రిక


సంపుటి: 03 । సంచిక: 313
పేజీలు: 04 । వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.deekshaprabhadaily.com




2

ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం..




పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మన పూర్వపు రంగారెడ్డి జిల్లా ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడం కేసీఆర్ నిర్లక్ష్యానికి నిదర్శనమేనని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. పరిగి మండలం నారాయణపూర్ గ్రామ శివారులో శనివారం నిర్వహించిన ప్రజాపాలన- ప్రగతి బాట బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి చేస్తూ కేసీఆర్ పుణ్యమా అంటూ అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణను ఇప్పుడిప్పుడే బయటికి తీసుకు వస్తున్నామన్నారు.

## కాంగ్రెస్‌ను ఓడించేందుకు

# బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం

బీజేపీ అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి

రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం

అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

కేసీఆర్ వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం

చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు

కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు

కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి

గోదావరి జలాలను తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది

2



2

## దేశానికే గేమ్ ఛేంజర్ క్వాంటం వ్యాలీ

- జితేంద్ర సింగ్‌తో కలిసి 'క్వాంటం వ్యాలీ' భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన
- ఈ క్వాంటం సెంటర్ దేశ భవిష్యత్తును మార్చబోతోందని చంద్రబాబు ధీమా
- 2026 చివరి నాటికి మొదటి క్వాంటం కంప్యూటర్ రావాలని డెడ్ లైన్
- ఇప్పటికే TCS, IBM, L&T వంటి అంతర్జాతీయ సంస్థలతో చర్చలు జరిపినట్లు వెల్లడి

## కేసీఆర్‌పై చర్యలు తీసుకో లేకుంటే

# సీఎం రాజీనామా చేయాలి

రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలోనే ఉన్నట్లు భావిస్తున్నారు

ఆయన మాట్లాడుతున్న మాటలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కిషన్ రెడ్డి



**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** కేసీఆర్ పై చర్యలు తీసుకోకుంటే ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ మీద చర్యలు తీసుకోకుండా రేవంత్ రెడ్డిని

**మిగతా2లో...**



## గజ్వేల్ లో హరీష్ రావుకు

# నిరసన సెగ..


- మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజల ఆందోళన
- ప్రచార రథం ముందు చేరుకొని కేసీఆర్, హరీష్ రావులకు వ్యతిరేకంగా నినాదాలు
- పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ప్రచారం రద్దు

**మెదక్, దీక్షప్రభ:** బిఆర్ఎస్ ముఖ్యనేత, మాజీ మంత్రి హరీష్ రావుకు నిరసన సెగ తగిలింది. మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజల నిరసనలతో హోరెత్తింది. హరీష్ రావుకు వ్యతిరేకంగా పెద్దయెత్తున ప్రజలు రావడం, పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో హరీష్ రావు ప్రచారం

**మిగతా2లో...**

## ఉక్రెయిన్ రష్యా యుద్ధం.. డెడ్‌లైన్ విధించిన అమెరికా

- ముగింపునకు అమెరికా తనవంతు ప్రయత్నాలు ముమ్మరం
- ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉంది
- ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ప్రకటన



**నేషనల్ బ్యూరో, దీక్షప్రభ:** ఉక్రెయిన్ రష్యా యుద్ధం ముగింపునకు అమెరికా తనవంతు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంలో అబుధాబీ వేదికగా ఇరుదేశాల ప్రతినిధులు చర్చలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది

**మిగతా2లో...**

## హైదరాబాద్‌లాగా మధిరను అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ పక్షాన బరిలో నిలిచిన అభ్యర్థులను గెలిపించాలి
- మహిళలను మహాలక్ష్మిలుగా చూడాలన్న ఆలోచనతో వడ్డీ లేని రుణాలు ఇస్తున్నాం
- మొదటి దశలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమాక్క



2




2

## ముస్లిం మహిళల సమస్యలపై ఓవైసీ ఏనాడైనా మాట్లాడారా?

# కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మన పూర్వపు రంగారెడ్డి జిల్లా ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడం కేసీఆర్ నిర్లక్ష్యానికి నిదర్శనమేనని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. పరిగి మండలం నారాయణ పూర్ గ్రామ శివారులో శనివారం నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి చేస్తూ కేసీఆర్ పుణ్యమా అంటూ అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణను ఇప్పుడిప్పుడే బయటికి తీసుకు వస్తున్నామన్నారు. పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తూ కడుపునిండా మూడు పూటలా భోజనం చేసేందుకు మొదట రేషన్ కార్డు శ్రీకారం చుట్టామన్నారు. స్థానికంగా ప్రజల కష్ట నష్టాలు తెలుసుకొని మేము అధికారం చేపట్టాక ఒక్కొక్కటి నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ , ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇల్లు తదితర సంక్షేమ పథకాలను చూసి స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో మంచి మెజారిటీ ఇచ్చారన్నారు. మళ్లీ మున్సిపల్ ఎన్నికల రాగానే మేమున్నామంటూ ఉనికి చాటుకునేలా బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమం ప్రజల అవసరాలను గుర్తించి పాలన కొనసాగిస్తూ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మీ విలువైన ఓటును వేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు.



వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ లో మెజార్టీ ఓట్లతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించాలని ఆకాంక్షించారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధి విషయానికి వస్తే కేరాఫ్ అడ్రస్ గా పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పట్టుబట్టి అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రహదారి, పరిగి వికారాబాద్ , పరిగి షాద్నగర్ రోడ్లు శరవేగంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మున్సిపల్ లో స్థానిక సమస్యలను కూడా పరిష్కరించాలంటే మన పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపిస్తే ఎక్కువ నిధులు కేటాయిస్తానని తెలియజేశారు.జిల్లాకు నీటి సౌకర్యాన్ని కల్పించే అవసరం ఉందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కోట్ల రూపాయలత జిల్లాకు గోదావరి నీటిని ఖచ్చితంగా తీసుకువస్తానని సీఎం హామీ ఇచ్చారు. కాగ్నా నది ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి తాండూర్ ప్రాంత ప్రజలకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తానని తెలిపారు. ఎన్ని కోట్ల నిధులు కావాలంటే అన్ని నిధులను వెచ్చించి అయిన రోడ్ల నిర్మాణాల పనులను చేపడతామన్నారు. మూసి ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం ముందుకు వస్తె దాన్ని అడ్డుకునేందుకు కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ లో ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని దురుద్దేశంతో తాండూరులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీజేపీ అభ్యర్థికి బి ఫాం అందజేసే స్థితికి దిగజారారన్నారు. రైతు భరోసాలో భాగంగా రైతుల ఖాతాల్లోకి జమ చేశారని ముఖ్య మంత్రి తెలిపారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించే దిశగా 70 వేల ఉద్యోగాలు కల్పించారని ఆయన తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలను మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని ఆయన తెలిపారు. ఇండ్లు లేని పేదలకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టి వారికి ఆత్మ గౌరవాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని 6650 స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి 567.69 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాకు టెక్స్ టైల్ పార్కు, అనంతగిరి టూరిజం డెవలప్మెంట్ కోసం 1000 కోట్లు కేటాయించాలన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి అదనంగా 5 వేల ఇండ్లు కేటాయించాలన్నారు. ఎంఎంటీసీ రైల్ వికారాబాద్ వరకు పొడిగించాలన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు మాట్లాడుతూ పరిగి నియోజకవర్గం వికారాబాద్ జిల్లా పై చిత్తశుద్ధి ఉన్న నాయకుడు పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి అని తెలియజేశారు. నాలుగు లైన్ల రహదారి ఇంత కోరిక దిన పూర్తి కావస్తుందంటే అది టి. రామ్మోహన్ రెడ్డి పుణ్యమైన అని తెలియజేశారు. అసెంబ్లీ సమావేశాలు జరగాలంటే ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఈ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించే మొదలు పెడతారన్నారు. శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుత మన జిల్లా నుంచే సీఎం, స్పీకర్ ఉన్నారని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మున్సిపల్ లో గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌పై చర్యలు తీసుకో లేకుంటే సీఎం రాజీనామా చేయాలి



**(మొదటి పేజీ తరువాయి)**
ఎవరు అడ్డుకుంటున్నారో స్పష్టం చేయాలని, లేకపోతే పదవి నుంచి తప్పుకోవాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను అధికారంలో ఉన్నాననే విషయాన్ని మరిచిపోయి, ఇప్పటికీ ప్రతిపక్షంలోనే ఉన్నట్లు భావిస్తున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. రేవంత్ అనుసరిస్తున్న తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని, ఆయన మాట్లాడుతున్న మాటలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని ఎద్దేవా చేశారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చినా ముఖ్యమంత్రి తీరులో ఎలాంటి మార్పు రాలేదని ఆయన అన్నారు. నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్ లో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై అనుమానాలు ఉన్నాయని కిషన్ రెడ్డి అన్నారు. ఈ ప్రమాదం వెనుక ఉన్న వాస్తవాలను బయటపెట్టి, ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉందని ఆయన తెలిపారు.

## దేశానికే గేమ్ ఛేంజర్ 'క్వాంటం వ్యాలీ



**ఏపీ బ్యూరో:** నాడు హైటెక్ సిటీ హైదరాబాద్ భాగ్యరేఖను ఎలా మార్చిందో.. నేడు అమరావతిలో అడుగులు పడుతున్న 'క్వాంటం కంప్యూటింగ్ సెంటర్' భారతదేశ భవిష్యత్తునే మార్చబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. శనివారం అమరావతిలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి 'క్వాంటం వ్యాలీ' భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు ఉద్వేగభరితంగా మాట్లాడారు. "చరిత్ర రాయాలన్నా, తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. గతంలో హైటెక్ సిటీ హైదరాబాద్‌కు ఒక గేమ్ ఛేంజర్ అయ్యింది. కానీ ఈ క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏకంగా దేశానికే దిక్సూచి కానుంది" అని ఆయన పేర్కొన్నారు. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ భారీ ప్రాజెక్టును చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 50 లక్షల మంది యువత ఏఐ (AI) నేర్చుకుని అద్భుతాలు సృష్టించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. 2030 నాటికి 2.5 లక్షల మంది క్వాంటం నిపుణులు కావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతుల భూ త్యాగంతో నిర్మితమవుతున్న అమరావతి ప్రపంచానికే ఒక నమూనా అని కొనియాడారు. ఇక్కడ నివసించే ప్రజలు మరో 30 నుంచి 40 ఏళ్లు అదనంగా బతికేలా అత్యుత్తమ పర్యావరణంతో ఈ నగరాన్ని నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, మెడ్ టెక్, స్పేస్ సిటీలు రాష్ట్రంలో కొలువుదీరబోతున్నాయి. ఏప్రిల్ 14న మరో రెండు క్వాంటం సెంటర్లు ప్రారంభం కానున్నాయని స్పష్టం చేశారు.

**ఈ ఏడాది చివరికే క్వాంటం కంప్యూటర్!..**
క్వాంటం మిషన్ కార్యకలాపాలు ఆంధ్రప్రదేశ్ నుంచే ప్రారంభం కావాలని కేంద్రానికి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలతో చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి మొదటి క్వాంటం కంప్యూటర్ అమరావతికి రావాలని కంపెనీలకు డెడ్ లైన్ విధించినట్లు సీఎం స్పష్టం చేశారు.

**అమరావతికి బిల్ గేట్స్!**
రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ మొదలైందని చెప్పడానికి నిదర్శనంగా చంద్రబాబు మరో కీలక ప్రకటన చేశారు. ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి వస్తున్నారని వెల్లడించారు. ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఈ ప్రాజెక్టుల విషయంలో సమర్థంగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు.

## ఉక్రెయిన్- రష్యా యుద్ధం.. డెడ్‌లైన్ విధించిన అమెరికా

**(మొదటి పేజీ తరువాయి)**
జూన్‌లోగా యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ ఇరుపక్షాలకు అమెరికా డెడ్‌లైన్ విధించిందని తెలిపారు. ఒకవేళ గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే.. దాన్ని సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని చెప్పారు.''ఈ వేసవి ప్రారంభంలోగా యుద్ధాన్ని ముగించాలని అమెరికన్లు సూచించారు. జూన్ నాటికి అన్ని వ్యవహారాలను కొలిక్కి తీసుకురావాలని చెప్పారు. యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో అన్ని కార్యక్రమాలకు సంబంధించి ఒక స్పష్టమైన షెడ్యూల్ కావాలన్నారు. దీని ప్రకారం సంబంధిత పక్షాలపై అమెరికా ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉంది'' అని జెలెన్‌స్కీ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడో విడత చర్చలు అమెరికాలో నిర్వహించేందుకు ఆ దేశం ముందుకొచ్చిందని, దీనికి తమ తరఫున అంగీకారం తెలిపినట్లు చెప్పారు. దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు సమావేశమయ్యారు. అబుధాబీ వేదికగా నిర్వహించిన రెండో విడత భేటీలో అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ తదితరులు పాల్గొన్నారు. అయితే, ఇరుపక్షాలూ పరస్పరం ప్రత్యేకమైన డిమాండ్లను వీడకపోవడంతో ఎటువంటి పురోగతి లభించలేదు. డాన్‌బాస్ నుంచి వైదొలగాలని కీవ్‌పై మాస్కో ఒత్తిడి తెస్తోంది. ఈ షరతును ఎప్పటికీ అంగీకరించబోమని ఉక్రెయిన్ స్పష్టం చేస్తోంది.

## ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం..

- కీలక కేసులకు సంబంధించిన ఆధారాలు దగ్ధం
- 40 నుంచి 50 సీజ్ చేసిన కంప్యూటర్లు అగ్నికి ఆహుతి
- లాబొరేటరీ అగ్నిప్రమాదంపై నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు




**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** నగర నడిబొడ్డున ఉన్న నాంపల్లి స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ లో శనివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పలు కీలక కేసుల సాక్ష్యాధారాలపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటన వివరాల్లోకి వెళితే.. శనివారం మధ్యాహ్నం కార్యాలయంలోని కంప్యూటర్ ల్యాబ్ విభాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. లోపల రసాయనాలు, కీలక పత్రాలు ఉండటంతో మంటలు వేగంగా ఇతర విభాగాలకు వ్యాపించాయి. దట్టమైన పొగ కమ్ముకోవడంతో లోపల ఉన్న సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

**దగ్ధమైన కీలక సాక్ష్యాలు..**
ఈ ప్రమాదంలో 'సీజ్డ్ ప్రాపర్టీస్' (స్వాధీనం చేసుకున్న వస్తువులు) భద్రపరిచే గది పూర్తిగా కాలిపోయింది. వివిధ నేరాలకు సంబంధించి సేకరించిన భౌతిక సాక్ష్యాధారాలు బూడిదయ్యాయని అధికారులు చెబుతున్నారు. సుమారు 40 నుంచి 50 సీజ్ చేసిన కంప్యూటర్లు అగ్నికి ఆహుతయ్యాయి. రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఆధారాలు. ఏళ్ల తరబడి విచారణలో ఉన్న ఓటుకు నోటు కేసు ఆడియో, వీడియో ఫైల్స్. ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకు సంబంధించిన కీలక డేటా కూడా ఈ కంప్యూటర్లలోనే ఉన్నట్లు తెలుస్తోంది.

**పోలీసుల దర్యాప్తు..**
ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ అగ్నిప్రమాదంపై నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎఫ్.ఎస్.ఎల్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ మంటలు చెలరేగి ఉండవచ్చని జిల్లా ఫైర్ ఆఫీసర్ ( శ్రీదాస్ ప్రాథమికంగా వెల్లడించారు. అయితే, కీలక కేసుల విచారణ జరుగుతున్న తరుణంలో ఈ ప్రమాదం జరగడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరైనా కావాలని సాక్ష్యాలను రూపుమాపేందుకు ఈ పని చేశారా? లేక ప్రమాదవశాత్తు జరిగిందా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఖైరతాబాద్ డీసీపీ శిల్పవల్లి ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. జరిగిన ఆస్తి నష్టం, సాక్ష్యాధారాల నష్టంపై అధికారులు పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేస్తున్నారు.



## గజ్వేల్ లో హరీష్ రావుకు నిరసన సెగ..

**(మొదటి పేజీ తరువాయి)**
చేయకుండా వెనుదిరిగారు. షెడ్యూల్ ప్రకారం ప్రచార సభ ఉన్నా స్థానికుల తీవ్ర నిరసనలతో ప్రచారాన్ని రద్దు చేసుకొని వెళ్లిపోయారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆరెస్ నేతలను మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ ముంపు బాధితులు ఉండే ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రచారం కోసం వెళ్లవలసి ఉంది. అయితే హరీష్ రావు ప్రచారం కోసం వస్తున్నాడని తెలిసి పెద్దయెత్తున మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ ముంపు గ్రామాల ప్రజలు.. సభ జరిగే ప్రాంతం, ప్రచార రథం ముందు చేరుకొని కేసీఆర్, హరీష్ రావులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ కోసం తమ ఊర్లు, భూములు బలవంతంగా లాక్కొని రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు తీసుకునే సమయంలో ప్యాకేజీ, ఉపాధి అంటూ హామీలు గుప్పించి, తర్వాత చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. దీంతో మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ ముంపు గ్రామాల ప్రజలకు, బిఆర్ఎస్ క్యాడర్ మధ్య తోపులాట జరిగింది. తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. భారీ ఎత్తున పోలీసులు చేరుకొని రెండు వర్గాల వారిని చెదరగొట్టారు.

## హైదరాబాద్‌లాగా మధిరను అభివృద్ధి చేస్తా

**ఖమ్మం, దీక్షప్రభ:** హైదరాబాద్ నగరంలో ఎలాంటి రక్షణ, వైద్య, విద్య సదుపాయాలు ఉన్నాయో అవన్నీ మధిరలో కల్పించడమే తన లక్ష్యం అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి చేశారు. వైరా, మధిర మున్సిపాలిటీల్లో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడారు. మహిళలను మహాలక్ష్మిలుగా చూడాలన్న ఆలోచనతో వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్టు తెలిపారు. మహిళా సంఘాలకు ఇప్పటికే 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, పట్టణాల్లోని మహిళా సంఘాలకు మెప్మా ద్వారా శిక్షణ ఇప్పించి పరిశ్రమలు పెట్టిస్తున్నట్టు వివరించారు. ఎన్నికల ముందు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర అనేకమంది ఇండ్లు కావాలని అడిగారని.. అందుకే మొదటి దశలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించినట్టు భట్టి తెలిపారు. ఇందుకోసం 22,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పది లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సహాయం ఇస్తున్నామన్నారు. మరో 50 ఏళ్ల దాకా మధిర మున్సిపాలిటీని అభివృద్ధి చేసే బాధ్యత తనదే అన్నారు. కాంగ్రెస్ పక్షాన బరిలో నిలిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

**100 కుటుంబాలకు హామీ..**
వైరా నుంచి శనివారం సాయంత్రం మధిర వెళ్తున్న డిప్యూటీ సీఎం భట్టి వాహనం వద్దకు 100 మంది వీధి వ్యాపారస్తులు వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వారి గురించి మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ హయాంలో వారు రోడ్డు పక్కన పెట్టుకున్న చిన్న దుకాణాలను కూల్చేశారని.. వాటిని పునర్నిర్మించి ఇవ్వాలంటూ డిప్యూటీ సీఎంను కోరారు. ఇందుకోసం సుమారు రూ.8 కోట్లు ఖర్చవుతుందని తెలపగా.. డిప్యూటీ సీఎం భట్టి స్పందిస్తూ.. తప్పకుండా కట్టిస్తామని తెలిపారు. పూర్తి నివేదికను పంపాలని అధికారులను అక్కడే ఆదేశించారు. అంచనాలకు సంబంధించిన నివేదికలు రాగానే అనుమతులు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి హామీ ఇవ్వడంతో వారంతా హర్షం వ్యక్తం చేశారు.

## ముస్లిం మహిళల సమస్యలపై ఓవైసీ ఏనాడైనా మాట్లాడారా?

- ట్రిపుల్ తలాక్ రద్దుకు ఎంఐఎం అనుకూలమా? వ్యతిరేకమా? చెప్పే ధైర్యముందా?
- కేంద్ర నిధులతోనే పట్టణాల్లో అభివృద్ధి జరిగింది
- రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలకు నయా పైసా ఇవ్వలేదు
- బండి సంజయ్



**కరీంనగర్, దీక్షప్రభ:** ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఏనాడైనా ముస్లిం మహిళల సమస్యలపై మాట్లాడారా? ట్రిపుల్ తలాక్ రద్దుతో మేలు జరిగిందా? లేదా?దమ్ముంటే సమాధానం చెప్పాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శనివారం కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు భరోసా కల్పించిన పార్టీ బీజేపీ నేనని స్పష్టం చేశారు. ట్రిపుల్ తలాక్ రద్దుకు ఎంఐఎం అనుకూలమా? వ్యతిరేకమా? చెప్పే ధైర్యముందా? అని సవాల్ విసిరారు. ఈ విషయంపై కాంగ్రెస్, భారాసల వైఖరి కూడా స్పష్టం చేయాలన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దును వ్యతిరేకిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్ర నిధులతోనే పట్టణాల్లో అభివృద్ధి జరిగిందని స్పష్టం చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలకు నయా పైసా ఇవ్వలేదన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే మీ మెడలోని బంగారాన్ని కూడా కొట్టేస్తారని, పన్నుల మోతతో నడ్డీ విరుస్తారని హెచ్చరించారు. ఆలోచించి ఓటు వేయాలని కోరారు. భాజపా అభ్యర్థులు గుణవంతులని, భారాస, కాంగ్రెస్ అభ్యర్థులు ధనవంతులని అన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం కలిసి వచ్చినా 20 సీట్లలోపే గెలుస్తాయని పేర్కొన్నారు.



## విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసిన సర్పంచ్

**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** మండలంలోని బాసుతండా జిపిలో నూతన విద్యుత్ స్తంభాల కోసం పోలను సర్పంచ్ గుగులోతు కాంతి శ్రీను, ఉప సర్పంచ్ లాలు ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. అనంతరం కొత్త స్తంభాల ఏర్పాటు చేయడంతో సర్పంచ్, ఉప సర్పంచ్లను అభినందించారు. దీంతో గ్రామస్తులు,వాహనదారులు అభినందిస్తున్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు గణేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ వాలీబాల్ లో విద్యార్థుల ప్రతిభ



**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** సీఎం కప్ వాలీబాల్ లో నర్సింహులపేట విద్యార్థులు శనివారం ప్రతిభ కనబరిచారు. మరిపెడలో నిర్వహించిన సీఎం కప్ డోర్నకల్ నియోజకవర్గ మహిళల విభాగంలో వాలీబాల్ పోటీల్లో నర్సింహులపేట మండలం జయపురం విద్యార్థులు ప్రథమ స్థానం గెలుపొంది విజయం సాధించినట్లు పిడి శంకర్ నాయక్ తెలిపారు.అనంతరం విద్యార్థులను ఎంఈఓ రామ్మోహన్ రావు,పిడి శంకర్ నాయక్ అభినందించారు.

## మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ దే విజయం

**ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్**



**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** మరిపెడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి జెండా ఎగురవేయబోతోందని ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్ అన్నారు. శనివారం మరిపెడ మండలం రెండో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి బానోత్ అనిత గెలుపులో భాగంగా మరిపెడ సీనియర్ నాయకులు నూకల అభినవ్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారంలో నర్సింహులపేట మండల కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రూప్ల తండా సర్పంచ్ గుగులోతు లచ్చు నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వీరన్న నాయక్,ఉపాధ్యక్షులు జాటోత్ మోహన్, మాజీ ఉపసర్పంచ్ జాటోత్ నాగేష్,కాంగ్రెస్ నాయకులు రాజేష్ నాయక్, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంట సాగు వివరాల నమోదు



**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** మండలంలోని పడమటిగూడెం జిపిలో సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య యాదవ్ అధ్యక్షతన ఏఈఓ మౌనిక యాసంగి పంటల నమోదును శనివారం చేపట్టారు. రైతుల నుంచి సాగు పంట వివరాలు నమోదు చేయడం జరిగిందని, రైతులు ఇంకా ఎవరైనా సాగు పంట వివరాలు నమోదు చేసుకోని వారుంటే వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీల్లో మెరిసిన పోతంగల్ కబడ్డీ జట్టు

**పోతంగల్,దీక్ష ప్రభ:** గ్రామీణ స్థాయి క్రీడ ప్రతివను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ పోటీల్లో పోతంగల్ మండలానికి చెందిన కబడ్డీ జట్టు సత్తా చాటింది. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో బాన్సువాడ రూరల్ తో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో హోరా హోరీగా పోరాడి రెండవ స్థానంలో నిలిచి అందరినీ ఆకట్టుకుంది. నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పోతంగల్ మండల కబడ్డీ ప్లేయర్లకు మండల ఎంపీడీవో చందర్, మండల నాయకులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్లేయర్లతో జిల్లా స్థాయిలో ఆడేందుకు పోతంగల్ జట్టు ఎంపిక ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో చందర్ తెలిపారు.






# శ్రీశైలం శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం









- **ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఈనెల 14, 15న టోల్ గేట్ల వద్ద టోల్ ఫీజు లేకుండా వాహనా లను అనుమతి**
- **దేవస్థానం ఈవో శ్రీనివాసరావు**

**శ్రీశైలం,దీక్ష ప్రభ:** శ్రీశైలం మహా జ్యోతిర్లింగ క్షేత్రంలో నేటి నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఆలయంలో ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 11 రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేలా ఆలయ పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తులు అరగంట నుంచి గంటన్నర లోపు దర్శనం చేసుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆలయ అధికారులు ఆహ్వానించారు. ఇదే సమయంలో భక్తులకు పలు కీలక సూచనలు చేసారు.శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో రేపటి(ఆదివారం) నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు ఆలయ అధికారులు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 11 రోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. గత ఏడాది కంటే ఈ సంవత్సరం ఎక్కువ మంది భక్తులు తరలివచ్చే అవకాశముందని ఆలయ అధికారులు అంచనా వేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.ఈ నెల 13 నుంచి నాలుగు రోజుల పాటు ప్రతి భక్తునికి ఉచితంగా లడ్డూ ప్రసాదం అందించనున్నట్లు ఈవో తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మొత్తం 40 లక్షల లడ్డూ ప్రసాదాలు తయారు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఈనెల 14, 15న టోల్ గేట్ల వద్ద టోల్ ఫీజు లేకుండా వాహనా లను అనుమతిస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా.. రోజుకు మూడు స్లాట్లలో మాత్రమే వీఐపీ దర్శనాలకు అనుమతిస్తామని తెలిపారు.ఇక, ఈనెల 12న రాష్ట్ర ప్రభుత్వంచే శ్రీస్వామి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలంలో భక్తుల తాకిడి పెరగనుంది.. దీంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో.. సకల ఏర్పాట్లను చేస్తున్నారు అధికారులు.. పుణ్యస్నానాలు, దర్శనాలు, వాహనసేవలను భక్తులు తిలకించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వాముల భక్తులకు సలువ పందిళ్ళు, తాగునీటి సౌకర్యం, ఉచిత అన్నదానం, స్వామి అమ్మ వారి దర్శనం, మరి ఇతర సౌకర్యాలు దేవస్థానం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు శ్రీశైల దేవస్థానం ఈవో శ్రీనివాసరావు మీడియా ద్వారా శివ స్వాములకు భక్తులకు తెలిపారు.

# ఉపాధిలో అక్రమాలు



**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** మండలంలో 202324, 2425లో నిర్వహించిన ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులపై సామాజిక తనిఖీ గ్రామ సభలను సర్పంచ్ ల అధ్యక్షతన నిర్వహించారు. శనివారం మండలంలోని గోల్ బొడ్క తండా, అజ్మీర తండా,బాస్ తండా గ్రామాలలో ఎస్ఆర్పి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో డిఆర్పిలు ఆడిట్ చేసిన రిపోర్టును చదివి విప్పించారు. అందులో భాగంగా పలు గ్రామాలలో ఒక ఇంట్లో రెండు, మూడు జాబ్ కార్డులు, జిపి సిబ్బందికి మాస్టర్లో వేతనాలు, మట్టి తరలించడంలో ట్రాక్టర్ల లిస్టు లేకపోవడం, రైతులు నాటిన మొక్కలలో ఎఫ్ఎలు, ఈజీఎస్ సిబ్బంది చేతివాటం, రైతులు నాటిన మునగ మొక్కలలో రైతుల నుంచి వసూలు చేయడం, జీరో మాస్టర్ తో క్లోజ్ చేయడం,జాబ్ కార్డ్ అప్డేషన్ లేకపోవడం,భార్య,భర్తకు జాబ్ కార్డులు ఇవ్వడం,రోజ్ గార్ యోజన నిర్వ



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు నియోజకవర్గం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నందికొట్కూరు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 466,651 లక్షల రూపాయలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త జయ సూర్య లబ్ధిదారుల వివరాలుకోనేటమ్మ పల్లె గ్రామానికి చెందిన అయ్యన్న కి 71922/ రూపాయలు ,కోల్లబావాపురం గ్రామానికి చెందిన బొల్లి సరస్వతమ్మ కి రూ.32466/రూపాయలు, మరియు కావేటీ మహేశ్వరి కి రూ.20541/ రూపాయలు మరియు తోకల లలితమ్మ కి 32100/ రూపాయలుదామగట్ల గ్రామానికి చెందిన,బి మద్దిలేటి కి 30000/రూపాయలు, బోయ సుబ్బమ్మ కి 30000/ రూపాయలునందికొట్కూరు పట్టణానికి చెందిన గాంధీ నగర్ చెందిన బోయ శ్యామల 20084/ రూపాయలు, సంగయ్యపేట చాకలి స్వర్ణ కుమార్ కి 30541/ రూపాయలు,హాజీ నగర్ కి చెందిన శీలం శిరీష కి 30541/ రూపాయలు ,బిఆర్ఆర్ నగర్ కి చెందిన పింజరి అలీంబి కి 32255/రూపాయలు మరియు పక్కిర్గారి సీతమ్మ కి 105000/ రూపాయలు మరియు శీలం మంజుల కి 31084/ రూపాయలు మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మండల నాయకులతో కలిసి పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

### మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర మంత్రులకు ఆహ్వానం



**శ్రీశైలం,దీక్ష ప్రభ:** శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 8 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను ఆహ్వానించడం జరుగుతోంది. కాగా శనివారం రాష్ట్ర మానవ వనరులశాఖ అభివృద్ధి మరియు ఐ.టీ,కమ్యూనికేషన్ల శాఖ నారా లోకేశ్ కు ఆహ్వానపత్రికను అందజేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డారాజశేఖరరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు,ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు మంత్రివర్ కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులకు వేదాశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేయడం జరిగింది.

## సిపిఐ పార్టీలో చేరిన 50 కుటుంబాలు

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు**



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లో మిడుతూరు మండలంలోని తలముడిపి, జలకనూరు చింతలపల్లె, మిడుతూరు గ్రామాలలోని 50 కుటుంబాలు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ .రంగనాయుడు సమక్షంలో చేరినారని సిపిఐ జిల్లా నాయకులు ఎం శ్రీనివాసులు తెలిపారు. స్థానిక మిడుతూరు మండలంలోని శుక్రవారం నాడు ముఖ్య నాయకుల సమావేశం సిపిఐ జిల్లా నాయకులు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు,సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న సుబ్బారెడ్డి సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు ,శివయ్య, నాగరాజు తదితరులు హాజరయ్యారు.



## వేలం డబ్బులపై విచారణ

**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** గత రెండు సంవత్సరాల క్రితం చెరువు వేలం డబ్బులు ఎస్టీఓలో జమ చేయకపోవడంపై అధికారులు విచారణ చేపట్టారు. శనివారం మండలంలోని కొమ్ములవంచ జిపిలో సర్పంచ్ పుప్పాల రవీందర్ అధ్యక్షతన ఎంపీడీవో రాధిక, ఎంపీఓ యాకయ్య ఆధ్వర్యంలో విచారణ కొనసాగింది. గత మాజీ సర్పంచ్ గ్రామ అభివృద్ధి పనులకు వాడినట్లుగా చెప్పారు. దీంతో వేలం డబ్బులు ఎస్టీవో లో జమ చేయకుండానే సొంతంగా అభివృద్ధి పనులు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు. పూర్తి ఆధారాలతో ఈనెల 10న విచారణ చేపట్టనున్నట్లు ఎంపీడీవో రాధిక తెలిపారు. ఇదే సందర్భంలో ఇక్కడే పనిచేసిన పంచాయతీ కార్యదర్శి వినోద్ ను జయపురం గ్రామానికి డిప్యూటీషన్ లో పంపించి, రూప్లతండ కార్యదర్శి మా గ్రామానికి కేటాయించడం ఏంటని,మా కార్యదర్శి మాకే కావాలని గ్రామస్తులు ఎంపీడీవోను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ డోనకని రామ్మూర్తి, కార్యదర్శులు వినోద్, మధు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సోదరులకు ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందుటకు రైతు యాప్ ప్రారంభం

### వ్యవసాయ అధికారి ఏవో షేక్ష వలి



నందికొట్కూర్,దీక్ష ప్రభ: నందికొట్కూర్ వ్యవసాయ అధికారిఏ వో షేక్షావలి రైతు సోదరులకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ రైతులు ప్రభుత్వం అందించే వివిధ ప్రయోజనాలు పొందేందుకు స్మార్ట్ మొబైల్ ఫోన్లో ఏపీ ఏఐఎంఎస్ అనే ఆప్ ను డౌన్లోడ్ చేసుకుని రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. యాప్ డౌన్లోడ్ చేసిన తర్వాత ఎంపీ న్ క్రియేట్ చేసుకుని ఆప్ లోకి ప్రవేశించాక వ్యవసాయానికి సంబంధించిన వివిధ రకాల సేవలు యాప్ లో అందుబాటులో ఉంటాయన్నారు.మరియు వ్యవసాయ నోటిఫికేషన్లు ముందస్తు పంటల చీడపిడల నివారణ సమాచారం, మార్కెట్ పంట ధరలు వార్తలు ప్రకటనలు ముఖ్యమైన అధికారుల వివరాలు, పంట నష్టం రైతు అభిప్రాయం, ప్రభుత్వ ప్రయోజనాలు తదితర అంశాలకు సంబంధించిన సమాచారం యాప్ లో ఉంటుందన్నారు. ప్రతి ఒక రైతు యాప్ ను డౌన్లోడ్ చేసుకొని సద్వినిగం చేసుకోవాలని రైతు సోదరులకు వ్యవసాయ అధికారి ఏవో షేక్షావలి పత్రికా ప్రకట ద్వారా తెలియజేశారు.

## కేటీఆర్ రోడ్ షోకు బయలుదేరిన కోటగిరి బీఆర్ఎస్ నాయకులు



**కోటగిరి,దీక్ష ప్రభ:** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో తెలంగాణ రాష్ట్ర బీటారెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం పాల్గొన్నారు. కేటీఆర్ రోడ్ షోలో పాల్గొనేందుకు కోటగిరి మండలం నుండి బీఆర్ఎస్ నాయకులు 50 ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా బయలుదేరి బాన్సువాడ కు వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు తెల్ల రవికుమార్ మాట్లాడుతూ..బాన్సువాడలో మున్సిపాలిటీ పై బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. రానున్న రెండు సంవత్సరాలు రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసి రాష్ట్రంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని అన్నారు. బాన్సువాడకు బయలుదేరిన వారిలో ఎత్తొండ మాజీ ఎంపీటీసీ ఫారుక్,కప్ప సంతోష్, దేవేందర్, హస్కుల రవి, జలాల్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాత రమాబాయి అంబేద్కర్

**128వ జయంతోత్సవ వేడుకలు.. పివి రావు మాల మహానాడు ఆధ్వర్యంలో**

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** మాతా రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి సందర్భంగా ఆమెను స్మరించుకుంటూ, ఘన నివాళులు అర్పించిన నందికొట్కూరు పివి రావు మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్. డి.వెంకటేష్.,చెరుకు నడిపెన్న బండారు శ్రీనివాసులు,ఆరే రాజు, చెరుకు శేఖర్, మధు, మల్రెడ్డి రవికుమార్, వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలోపి వి రావు.మాల మహానాడు.నాయకులు. చెరుకు నడిపిన్న. బండారు శ్రీనివాసులు. ఆరే.రాజు,చెరుకు శేఖర్,మధు,మల్రెడ్డి రవికుమార్ వెంకటేశ్వర్లు,తో పాటు పివీ మాల మహానాడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# మీ భూమి మీ హక్కు కార్యక్రమం

- **రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ**

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామంలో ఓ.హెచ్.ఎస్.ఆర్ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు. చరతరెడ్డి,తో పాటు అతిధిగా ఏపీ.ఈ. డబ్ల్యూ. డి.సి రాష్ట్ర డైరెక్టర్.జి.నాగముని ప్రారంభించడం జరిగింది.అనంతరం రీసర్వే పూర్తిచేసి ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ అధికారులతో కలిసి టీ.డీ.పీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు.చరిత రెడ్డి,తో పాటు ఏపీ .ఈ.డబ్ల్యు.ఐ.డీ.సీ రాష్ట్ర డైరెక్టర్,జి.నాగముని చేతుల మీదుగా రైతులకు రాజముద్రతో కూడిన



పట్టాదారు పాస్ పుస్తకము పంపిణీచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల భూమి హక్కులకు భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.మన చంద్రబాబు నాయుడు రైతుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నారని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా భూ సంబంధిత వివాదాలు,లోపాలు రైతులను సంవత్సరాల పాటు ఇబ్బంది పెట్టిన పరిస్థితిని మార్చేందుకే ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు.పూర్తిపారదర్శకతతో,రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం ద్వారా రైతులకు శాశ్వత భరోసా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో తీసుకోవచ్చినల్యాండ్ టైటిల్ యాక్టును రద్దుచేసి రైతుల కోసం నూతనంగా ఈ పథకం తీసుకొచ్చామనిఅన్నారు,రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా తమ భూమి హక్కులను వినియోగించుకునేలా ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,మండల అధికారులు,సచివాలయం ఉద్యోగులు,కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాన్‌స్టాప్ నవ్వుల జాతర

'ఫంకీ' చిత్రం రెండున్నర గంటల పాటు నాన్‌స్టాప్‌గా నవ్విస్తుందని, కుటుంబ సభ్యులందరూ కలిసి ఆస్వాదించేలా ఉంటుందని చెప్పారు హీరో విశ్వక్‌సేన్. ఆయన తాజా చిత్రం 'ఫంకీ' ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకురానుంది. 'జాతి రత్నాలు' ఫేమ్ అనుదీప్ కేవీ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు. కయాదు లోహర్ కథానాయికగా నటించింది. శనివారం ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు కేవీ అనుదీప్ తనదైన శైలి హాస్యంతో నవ్వించారు. సినీ దర్శకుడి కోమల్ పాత్రలో విశ్వక్‌సేన్ పంచిన కామెడీ హైలైట్‌గా నిలిచింది. ఈ సందర్భంగా విశ్వక్‌సేన్ మాట్లాడుతూ..ఇదొక నాన్‌స్టాప్ ఎంటర్‌టైనర్ అని, ప్రేక్షకులు ఫోన్ వైపు చూడాలనే ఆలోచన కూడా రాదని, ప్రతీ సన్నివేశం నవ్విస్తుందన్నారు. 'జాతి రత్నాలు' రేంజ్ వినోదం ఈ సినిమాలో కూడా ఉంటుందని, ఆద్యంతం పంచ్‌లు, వ్యంగ్యంతో మెప్పిస్తుందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ తెలిపారు. ప్రేక్షకుల్ని వందశాతం నవ్వించే సినిమా ఇదని దర్శకుడు అనుదీప్ కేవీ అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: సురేష్ సారంగం, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాణం: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, దర్శకత్వం: అనుదీప్ కేవీ.



Printed,Published,Edited, & owned by **Rathod Vinod Kumar** Published from **SNEHITHA PUBLICATIONS** Falcon Printing press, # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code :502220, Printed At Falcon Printing Press # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code: 502220, Editor: **Rathod Vinod Kumar**. RNI NO. TELTEL/2023/87655,Cell : 9550021491,7893532721, Gmail: deekshaprabhatelugudaily@gmail.com